సాక్షి
పశ్చిమగోదావరి
సోమవారం । 15 । జనవరి । 2024



పందెం కో'ఢీ'

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా సంప్రదాయ కోడిపందేలు జరిగాయి. IIలో



ఆటోను ఢీకొన్న కారు

తణుకు మండలం తేతలిలో ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు హిజ్రాలు గాయపడ్డారు. IIలో



శ్రీవారికి భోగి ఉత్సవం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చిన వెంకన్నకు భోగి ఉత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. శ్రీవారు ఉభయ దేవేరులు, గోదాదేవితో కలిసి అట్టహాసంగా ఊరేగారు.

న్యూస్‌రీల్

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రథమం



నరసాపురం మున్సిపల్ కార్యాలయం

నరసాపురం: స్వచ్ఛభారత్ **స్వచ్ఛ సర్వేక్షణ్‌లో** నరసాపురం మున్సిపాలిటీ **రాష్ట్రంలోనే 8వ** ర్యాంకు, ఉమ్మడి పశ్చిమగో**దావరి జిల్లాలో మొ**దటి ర్యాంకు సాధించింది. **ఆలాగే జాతీయ** స్థాయిలో 1,066 స్థానంలో నిలిచింది. నాలుగేళ్లగా మున్సిపాలిటీలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. అలాగే ఇటీవల కమిషనర్‌గా వచ్చిన కె.వెంకటేశ్వరరావు మున్సిపల్ పాలనలో సంస్కరణలు తీసుకువచ్చారు. ఫలితంగా ఓడీఎఫ్ ప్లస్‌ప్లస్ సర్టిఫికెట్‌ను మున్సిపాలిటీ సాధించింది. రాష్ట్రంలోని 125 మున్సిపాలిటీల్లో కేవలం 9 పట్టణాలు మాత్రమే ఎంపిక కాగా అందులో నరసాపురం ఒకటని కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

గోదా రంగనాథుల కల్యాణం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న క్షేత్రంలో గోదా, రంగనాథుల కల్యాణ వేడుక ఆదివారం నేత్రపర్వంగా జరిగింది. శ్రీవారి ఆలయ నిత్యకల్యాణ మండపంలో స్వామివారి నిత్యార్జిత కల్యాణంతో పాటు గోదాదేవిని ఉంచి కల్యాణ తంతును నిర్వహించారు. సుముహూర్త సమయంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ధరింపజేశారు. భక్తుల గోవిందనామ స్మరణలు, అర్చకుల వేద మంత్రోచ్ఛరణల నడుమ మాంగల్యధారణ, తలంబ్రాల వేడుకను జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పండుగ కానుక

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్రాంతి పండుగ కానుక ఇచ్చారని వైఎస్‌ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సుధీర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంతోకాలంగా నిలిచిపోయిన పీఎఫ్, ఏపీజీఎల్ఐ, డీఏ బకాయిలు, సరెండర్ లీవులు మంజూరు చేసి ఉద్యోగులకు శుభవార్త చెప్పారని పేర్కొన్నారు. సీఎం జగన్ మాటతప్పని, మడమ తిప్పని నైజం మరోసారి నిరూపించుకుంటూ జనవరిలో బకాయిలు చెల్లిస్తామని ముందుగా ప్రకటించినట్లుగానే బకాయిలన్నీ క్లియర్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మరోసారి తాను ఉద్యోగుల పక్షపాతినని నిరూపించుకున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఉద్యోగులంతా మరోసారి జగన్‌ని ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

కనుమ ఉత్సవానికి సిద్ధం

ద్వారకాతిరుమల: శ్రీవారి కనుమ ఉత్సవానికి సర్వం సిద్ధమైంది. ఈనెల 16న మండలంలోని దొరసానిపాడులోని కనుమ మండపంలో ఉత్సవాన్ని దేవస్థానం వైభవంగా నిర్వహించనుంది. ఈ మేరకు ఇప్పటికే కనుమ మండపాన్ని సుందరీకరించారు. ఏటా సంక్రాంతి మరుసటి రోజు కనుమ నాడు స్వామి, ఉభయ దేవేరులతో కలిసి దొరసానిపాడు గ్రామానికి అట్టహాసంగా వెళతారు. ఏడాదికోమారు స్వామివారి ఆగమనం కోసం గ్రామస్తులు నియమనిష్ఠలతో వేచి ఉంటారు.

అనుబంధాల మాలిక..
సంక్రాంతి వేడుక

వై'భోగి'ంగా..

- ఊరూవాడా సం'క్రాంతులు'
- జిల్లాలో పండుగ కోలాహలం
- బంధుమిత్రులతో కళకళ
- కోడిపందేల జోరు

భోగిమంటల భగభగలు.. గంగిరెద్దుల గణగణలు.. పిండి వంటల ఘుమఘుమలు.. పిల్లాపాపల కేరింతలు.. రంగవల్లుల మాలికలు.. బంధుమిత్రుల ఆత్మీయ పలకరింపులు.. మెరిసే.. మురిసే సం'క్రాంతులు'. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సంక్రాంతి వేడుకలు ఆనందోత్సాహాలతో మొదలయ్యాయి. భోగి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.





సంతోషాల రంగవల్లులు.. దెందులూరులో ముగ్గులు వేస్తున్న అమ్మాయిలు

సాక్షి, భీమవరం: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా సంక్రాంతి సందడి నెలకొంది. ఎక్కడ చూసినా రంగవల్లులు, ఆటల పోటీలతో హడావుడి, కోడిపందాల జోరు కనిపిస్తోంది. ఆదివారం భోగిమంటల సందడి కనిపించింది. సోమవారం సంక్రాంతి సందర్భంగా పితృదేవతలకు తర్పణాలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

- తాడేపల్లిగూడెం కొబ్బరితోటలోని శ్రీదేవి మహంకాళి అమ్మవారి ఉత్సవాల్లో మంత్రి కొట్టు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.
- నరసాపురంలో డీవైఎఫ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.
- ఆచంట మండలం వల్లూరులో క్రికెట్ టోర్నమెంట్, ఆకివీడులో బాడీబిల్డింగ్ పోటీలు, తాడేపల్లిగూడెం రూరల్‌లో కబడ్డీ పోటీలు, తణుకు, తాడేపల్లిగూడెం, వీరవాసరం మండలంలో ముగ్గుల పోటీలు, సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.

నువ్వా.. నేనా అంటూ కోడిపందేలు

జిల్లావ్యాప్తంగా కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి. కాళ్ల మండలం పెద అమిరం, సీసలిలో భారీ బరుల వద్ద ప్రత్యేక గ్యాలరీలు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటుచేశారు. పెద అమిరంలో కోడిపందేలను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు ప్రారంభించారు. ఆచంట నియోజకవర్గంలోని పోడూరు మండలం కవిటం వద్ద మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో కోడిపందేలను ప్రారంభించారు. తణుకు, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో పలుచోట్ల కోడిపందేలు జరుగుతున్నాయి. పందేలను తిలకించేందుకు ఇతర జిల్లాలతో పాటు తెలంగాణ నుంచి ప్రజలు తరలివస్తుండటంతో భీమవరంలో హోటళ్ల గదులు నిండిపోయాయి.



ఏలూరులో డూడూ బసవన్నల విన్యాసాలు



యలమంచిలిలో భోగి పిడకలు వేస్తూ..

అభివృద్ధిలో ఆదర్శంగా భీమవరం

- సంక్రాంతి కానుకగా తాడేరులో వంతెన ప్రారంభం
- మండలి చైర్మన్ మోషేన్‌రాజు, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



వంతెనను ప్రారంభిస్తున్న మండలి చైర్మన్ మోషేన్‌రాజు, విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్ : భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, రాష్ట్రంలో అభివృద్ధిలో ఆదర్శంగా భీమవరం నిలుస్తుందని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. మండలంలోని తాడేరులో గునుపూడి సౌత్ డ్రెయిన్‌పై రూ.2.30 కోట్లతో నిర్మించిన వంతెనను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌తో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మోషేన్‌రాజు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరుకున్న వంతెన నిర్మాణానికి విప్ శ్రీనివాస్ కృషి చేశారని, పనులకు శంకుస్థాపన చేసిన మూడు నెలల్లోపే నిర్మాణం పూర్తి చేయించారన్నారు. అలాగే సీసీ రోడ్లు, డ్రెయిన్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు పట్టణంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేశారని గుర్తుచేశారు. యనమదుర్రు డ్రెయిన్‌పై వంతెనలకు సంబంధించి అప్రోచ్ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించారన్నారు.

త్వరలో టిడ్కో ఫ్లాట్ల అప్పగింత

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిపై కొంతమందికి అవగాహన లేక ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. వంద పడకల ఆస్పత్రిని సాధించామని, అప్రోచ్ వంతెనలకు నిధులు మంజూరు చేయించామని, కంపోస్టు యార్డుకు ఆరున్నర ఎకరాల భూమిని సేకరించడంతో పాటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామన్నారు. మొదటి విడతగా 2 వేల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించామని, త్వరలో రెండో విడతగా ఫ్లాట్లు అందిస్తామన్నారు. 900 గృహాలు పూర్తిస్థాయిలో మౌలిక వసతులతో సిద్ధంగా ఉన్నాయన్నారు. మరో 2,500 ఇళ్ల పనులు తుది దశలో జరుగుతున్నాయన్నారు. సీఎం జగన్‌కు ఈ ప్రాంతమంటే ఎంతో అభిమానమని, జిల్లా కేంద్రంగా భీమవరాన్ని చేయడంతో పాటు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. పట్టణంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేయించామన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, నామన మహేష్, కోడే యుగంధర్, బేతపూడి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



తణుకులో భోగిమంట వేస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్

భోగి.. భోగభాగ్యాలివ్వాలి

తణుకు అర్బన్: భోగి, సంక్రాంతి పండుగలు ప్రజల ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో తులతూగాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఆదివారం మంత్రి కారుమూరి ఆధ్వర్యంలో భోగి మంటలు వేసి ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ రైతులకు మేలు చేసేలా పండుగ ముందు ధాన్యం సొమ్ములు రూ.2 వేల కోట్లు వారి ఖాతాల్లో జమచేశారన్నారు. కార్యక్రమంలో వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందర రామరాజు, తణుకు మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, సామంతుల అప్పారావు, గెద్దాడ శ్రీకాంత్, యారబాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆటోను ఢీకొన్న కారు

ఐదుగురు హిజ్రాలకు గాయాలు



రోడ్డు ప్రమాదంలో బోల్తా కొట్టిన ఆటో

తణుకు: తేతలి గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు హిజ్రాలు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. తాడేపల్లిగూడెంకు చెందిన హిజ్రాలు ఆటోలో ఉండ్రాజవరం మండలం వడ్లూరు వెళుతుండగా తేతలి గ్రామంలో ఓ కారు ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. కారు వేగం ధాటికి ఆటో పల్టీలు కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న హిజ్రాలు ప్రియాంక, సోనాలి, నందిని, అరుణ, గాయత్రి గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని తణుకు రూరల్ పోలీసులు వెల్లడించారు.

పందెం కోడ్ఢీ

పూర్వ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం పలు చోట్ల సంప్రదాయ కోడిపందేలు నిర్వహించారు. భోగి రోజు తెల్లవారుజాము నుంచే పందేలను ప్రారంభించారు. కొన్ని చోట్ల భారీగా ఏర్పాట్లు చేసిన బరుల్లో ఎక్కువగా పందేలను గెలిచిన విజేతలకు బుల్లెట్ వంటి ద్విచక్రవాహనాలను బహుమతులుగా అందించడం విశేషం. అలాగే పందేలను తిలకించేందుకు వచ్చిన వారితో బరుల వద్ద కోలాహలం నెలకొంది.

– సాక్షి, నెట్‌వర్క్



భీమడోలు: గుండుగొలను బరిలో ఢీకొంటున్న పందెం కోళ్లు



తలపడుతున్న పుంజులు



భీమవరం అర్బన్: యనమదుర్రులో జోరుగా..



ఉంగుటూరు: నారాయణపురంలో విజేతలకు బైక్‌లు రెడీ



భీమడోలు: గుండుగొలను బరిలో తలపడుతున్న కోళ్లు



భీమడోలు: గుండుగొలనులో భారీగా నిర్వహిస్తున్న కోడిపందేలు



ఏలూరు రూరల్: కొమడవోలులో కోలాహలంగా..

పండుగలు సంప్రదాయాలకు ప్రతిబింబాలు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

ఆకివీడు: పండుగలు సంప్రదాయాలకు ప్రతిబింబాలని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్థానికంగా బంధువుల ఇంటికి వచ్చిన ఆయన ఆదివారం కొద్దిసేపు ముచ్చటించారు. అట్టడుగు, పేద ప్రజలు సంతోషంగా పండుగలు జరుపుకుంటున్నారంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ వారి ఆర్థిక జీవన విధానాలను మెరుగుపరిచారన్నారు. జగన్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. అనంతరం ఆయన సంక్రాంతి సంబరాలు తిలకించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డిని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ గేదెల అప్పారావు, ఐటీ వింగ్ కార్యదర్శి కిషోర్‌రెడ్డి, సురేష్ రెడ్డి, భగవాన్ రెడ్డి వాడపల్లి రాంబాబు, జోన్, అంబటి రమేష్ పాల్గొన్నారు.



రామకృష్ణారెడ్డిని సత్కరిస్తున్న జామి హైమావతి

ఎమ్మెల్యే నిమ్మలపై అనర్హత వేటు వేయాలి

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వ కార్యక్రమాలకు అడుగడుగునా అడ్డుపడుతున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుపై అనర్హత వేటు వేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్ డిమాండ్ చేశారు. తన కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయంలో టిడ్కో లబ్ధిదారులకు ప్లాట్లు అప్పగించే కార్యక్రమంలో మైక్ ఇవ్వలేదంటూ ఎమ్మెల్యే చేసిన రభస సరికాదన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడమే ఎమ్మెల్యే నిమ్మల ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి మంచిపేరు రావడం ఆయనకు ఇష్టం ఉండదన్నారు. ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే రామానాయుడికి ఓటమి భయం పట్టుకుని అభద్రతాభావానికి లోనవుతున్నారన్నారు. దళిత నాయకులను, దళిత అధికారులను అవమానించే రీతిలో ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారన్నారు. తన మాట వినని అధికారులపై కోర్టు కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.



ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ గుంటూరు జిల్లాలో గోరంట్ల, లాం, JKC రోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ X రోడ్డు, రాజధానిలోని ప్లాట్లు పొలములు అ॥కొ॥. 9948779955 [G.8640]

TO-LET

■ పాలకొల్లు హౌసింగ్ బోర్డు కాలనీలో కమర్షియల్ మరియు బ్యాంకు కొరకు 40 అడుగుల రోడ్డు కార్ పార్కింగ్ బిల్డింగ్ వెడల్పు 45 అడుగులు పొడవు 50 అడుగులు బిల్డింగ్ అద్దెకు కలదు. 79892 64205. [P-779407]

PLOT FOR SALE

■ తాడేపల్లిగూడెం నందు 19 ఎ॥లు & భీమవరం నందు 2,300 చ॥గ॥, 2,700 చ॥గ॥, 7,260 చ॥గ॥ Plots & ఏలూరులో 240 చ॥గ॥ ఇల్లు అతితక్కువ ధరకు అమ్మబడును. సంప్ర॥ 73969 98125 [V.6943]

FLAT FOR SALE

■ రాజమండ్రిలో అపార్టుమెంట్‌లో 2 BHK, 3 BHK ఫ్లాట్స్, ఉద్యోగస్తులు, వ్యాపారస్థులు డబ్బులు పెట్టకుండా ఫ్లాట్స్ మొత్తం లోను ద్వారా పొందవచ్చు. మరిన్ని వివరాలకు 95153 82999 [C-777468]

Services

CHANGE OF NAME

■ I, Mandela Venkata Krishna Naga Santosh Alias Santosh Mandela v k n S/o Narayanarao R/o H.No: 26-7-9, Surya Tejas Nagar, Palakollu, West Godavari, Andhrapradesh-534260, have changed my name to MANDELA SANTHOSH RAAM [HA-30964]

Wanted

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167599]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221898]

■ భీమవరంలో చిన్న కిరాణా షాప్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. అనుభవం గల వారికి ఎక్కువ, అనుభవం లేని వారికి 8000, టైమింగ్స్: 9 AM to 8:30 PM, ఫోన్: 9849887842. [H-787874]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



క్లుప్తంగా

మహంకాళమ్మ ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి కొట్టు



అమ్మవారికి సారె తీసుకెళ్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: పట్టణంలోని సీతారాంపేటలో వేలసిన శ్రీ మహంకాళమ్మ ఉత్సవాలను ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు, చీరసారెను ఆయన సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు మాట్లాడుతూ నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షుడు యెగ్గిన నాగబాబు 44 ఏళ్ళుగా నిరాటంకంగా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, కర్రి భాస్కరరావు, చెన్నా జనార్దన్, నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షుడు, ఉత్సవాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి, రంగనాథుల కల్యాణం



కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: శ్రీ ఆండాళ్ గోదాదేవి తిరుకళ్యాణ మహోత్సవం తణుకులో వైభవంగా నిర్వహించారు. తణుకు హౌసింగ్ బోర్డు కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు డాక్టర్ గన్నవరపు శంకరశర్మ, వాడపల్లి చక్రపాణి ఆచార్యులు బ్రహ్మత్వాన ఆలయ అర్చకుడు గోవర్ధనం రవి సత్యకుమార్ పర్యవేక్షణలో గోదాదేవి, రంగనాథుల కల్యాణ ఘట్టం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్తమూరి వెంకటరెడ్డి, పీపీ రంగరాజన్, ఉపాధ్యక్షుడు బొల్లింపల్లి ప్రభాకరరావు, కోశాధికారి పైడిముక్కల వెంకటేశ్వరరావు, కన్వీనర్ ఎస్.రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం (టీఓసీ): ధనుర్మాస ఆఖరి రోజు భోగి పురస్కరించుకుని ఆదివారం స్థానిక శ్రీ కృష్ణయోగ ధ్యాన మందిరంలో శ్రీకృష్ణపరమాత్మకు పరివార దేవతలకు పూజలు జరిగాయి. అనంతరం గోదారంగనాథ కళ్యాణం వైభవంగా జరిగింది.

గ్రామాల్లో అభివృద్ధికి శ్రీకారం చుట్టింది నేనే

రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



ముద్దాపురంలో సంక్రాంతి ముగ్గులను పరిశీలిస్తున్న మంత్రి కారుమూరి దంపతులు

తణుకు టౌన్: తణుకు నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా తన హయాంలోనే శ్రీకారం చుట్టామని, ప్రతిపక్ష నాయకులు గ్రామాల్లోని అభివృద్ధి పనులు జరగకుండా కోర్టులకు వెళ్ళి అడ్డుకుంటున్నారని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. ఆదివారం తణుకు రూరల్ మండలం ముద్దాపురం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవంలో మంత్రి కారుమూరి, ఆయన సతీమణి లక్ష్మీకిరణ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాపురం గ్రామంలో బీసీల సామాజిక అవసరాల కోసం నిర్మించే కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాన్ని స్థానిక టీడీపీ నాయకులు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల కోసం త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నారని, ఈ మ్యానిఫెస్టోతో రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు గాలిలో కలసిపోతాయన్నారు. త్వరలో ముఖ్యమంత్రి ప్రజల దగ్గరకు బస్సు యాత్ర చేపట్టనున్నారని చెప్పారు. ఒకేసారి రాయలసీమ, ఉత్తరాంధ్రలో హెలీకాప్టర్, బస్సుల్లో సుడిగాలి పర్యటనలు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపట్టే బస్సు యాత్ర ప్రతిపక్ష పార్టీల ఆశలు కొట్టుకుపోతాయన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణ ముగ్గులు

తెలుగువారి సంప్రదాయ పెద్ద పండుగ సంక్రాంతిలో మహిళలు వేసే ముగ్గులే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సతీమణి లక్ష్మీకిరణ్ చెప్పారు. ముద్దాపురంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో విజేతలకు కారుమూరి దంపతుల ఆధ్వర్యాన బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా ఫ్రిజ్, రెండో బహుమతి గ్రైండర్, మూడో బహుమతిగా మిక్సీ, ప్రోత్సాహక బహుమతులుగా ఫ్యాన్‌లు బహుకరించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులను మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ముళ్లపూడి అన్నపూర్ణాదేవి, ఎంపీపీ రుద్ర ధనరాజు, గ్రామ సర్పంచ్ మజ్జి పద్మ, సొసైటీ అధ్యక్షుడు సైదు త్రిమూర్తులు, ఎంపీటీసీ కె.కృష్ణవేణి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు తుమ్మగంటి నాగ సత్యనారాయణ, నాయకులు ముళ్లపూడి బాబూరావు, కోనాల గ్రామ సర్పంచ్ మల్లిపూడి చిన్నయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా భోగి పండుగ



పెంటపాడులో సంబరాల్లో పాల్గొన్న యువతులు, చిన్నారులు

పెంటపాడు: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ముందుగా వచ్చే భోగిని ప్రజలు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో మహిళలకు వివిధ సంఘాల ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. భోగి మంటలు వేశారు. గ్రామ దేవతలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పెంటపాడు రెడ్ల రామాలయంలో ఉదయం నుంచి గొబ్బెమ్మలకు పూజలు చేసి సంప్రదాయ వస్త్రాలు ధరించి చిన్నారులకు భోగిపళ్లు పోశారు. ఏఎంసీ డైరెక్టర్ కర్రి వరహాలరెడ్డి, గ్రామ వార్డు సభ్యురాలు కర్రి ప్రియాంక పర్యవేక్షించారు. ప్రభుత్వ బేసిక్ స్కూలు వద్ద రెడ్డి యువజన సంఘం, నియోజకవర్గ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు నిర్వహించారు. పార్టీ నాయకులు నల్లమిల్లి విజయానందరెడ్డి, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, కర్రి వరహాలరెడ్డి, సుధా శ్రీనివాస రెడ్డి, బస్సుల రెడ్డి, మేడపాటి జనార్ధనరెడ్డి, విద్యావేత్త విజయారెడ్డి, సామాజిక వేత్త కొవ్వూరి శ్రీనివాస రెడ్డి, వ్యాపారవేత్త నల్లమిల్లి గాంధీరెడ్డి, పార్టీ యూత్ అధ్యక్షుడు భాస్కరరెడ్డి, గోపిరెడ్డి, కళింగ లక్ష్మణరావు తదితరులు చిన్నారులకు బహుమతులు అందించారు.

అభివృద్ధిలో శరవేగంగా.. తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం అర్బన్ : విద్య, వ్యాపార రంగాల్లో తాడేపల్లిగూడెం పట్టణం జాతీయస్థాయి గుర్తింపు పొందింది. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఈ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉల్లిపాయల వ్యాపారంలో నేటికీ తాడేపల్లిగూడెం ఆ స్థాయిని కొనసాగిస్తోంది. గత 20 ఏళ్ల నుంచి విద్యా రంగంలోనూ ఉన్నత విద్యాలయాల ఏర్పాటుతో జాతీయస్థాయికి చేరుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు సుమారు 10 ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రైవేటు కళాశాలలు, వాసవి, విజిట్, శశి, వైజ్ వంటి ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు జాతీయస్థాయి ప్రతిష్టాత్మక విద్యా సంస్థ అయిన నిట్ కూడా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేయడం గమనార్హం. దీంతో దేశంలోని అన్ని రాష్ట్రాల విద్యార్థులూ ఇక్కడికి వచ్చి ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తున్నారు. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల నుంచి సుమారు 80 గ్రామాల ప్రజలు నిత్యం పట్టణానికి వచ్చి వివిధ కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నారు. అభివృద్ధి శరవేగంగా పెరుగుతుండటంతో 20 కిలోమీటర్ల వైశాల్యం నుంచి 30 కిలోమీటర్ల వైశాల్యానికి పట్టణం విస్తరించడం గమనార్హం. పట్టణాభివృద్ధికి ఇక్కడి ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయడం తోడైంది.

భోగి సంబరాలు



తాడేపల్లిగూడెం (టీఓసీ): వాకర్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



తణుకు అర్బన్: తణుకులో భోగి మంట వేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ ఆధ్వర్యాన ఆదివారం భోగి పండుగ నిర్వహించారు. సంప్రదాయ దుస్తులను ధరించి అధ్యక్షుడు దూలం నాగరాజు ఆధ్వర్యాన వాకర్స్ వేడుకలకు హాజరయ్యారు. మాకా శ్రీనివాసరావు, నరసింహమూర్తి, వనచర్ల నాగేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, బుచ్చిరెడ్డి, షర్మిల, కె.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ ఆధ్వర్యాన..

తణుకు అర్బన్: తణుకు శ్రీ చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన సభ్యులు భోగి మంట వేశారు. స్థానికంగా ఉన్న ఎండిన చెట్లను తీసుకువచ్చి భోగి మంట రాజేసి భోగి పిడకలు వేసి శాస్త్రోత్తకంగా భోగి మంటను వేసి సందడి చేశారు.

పెదతాడేపల్లిలో..

పెంటపాడు: సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆలపాటి వెంకటేశ్వరరావు మెమోరియల్ ఆధ్వర్యాన ఆదివారం సంక్రాంతి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ప్రో కబడ్డీ పోటీలను యువనేత కొట్టు విశాల్ ప్రారంభించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీలు ముగిసాయి. కాగా విజేతలను నిర్వాహకులు ప్రకటించారు. తాడేపల్లిగూడెం బాబులు టీం(ప్రథమ) రూ.20 వేలు, ఉంద్రాజవరరం టీం(ద్వితీయ) రూజ రూ.10 వేలు, అవినాష్ వారియర్స్, చింతలపూడి (తృతీయ) రూ.5 వేలు, రాజేష్ టీం (పోలవరం) రూ.2 వేలు అందించారు.